క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కవిటి : గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం సముచిత ప్రాధాన్యం కల్పిస్తోందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. శనివారం రాజపురం పంచాయతీ రంగాలవీధిలో ఉపాధి నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, యూత్ కన్వీనర్ ఎన్ని అశోక్, సనపల జానకిరావు, సత్యనారాయణ పాఢి, ఢిల్లీబాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి ఔదార్యం



స్పోర్ట్స్ యూనిఫాంతో క్రీడాకారులు, ఉపాధ్యాయులు

కాశీబుగ్గ: కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు టి.మన్మధరావు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం అందించి ఔదార్యం చాటుకున్నారు. రూ.6 వేలు వెచ్చించి 15 జతల క్రీడాదుస్తులను కొనుగోలు చేశారు. వీటిని శనివారం హెచ్ఎం చిన్నంనాయుడు చేతులమీదుగా పీడీలు హరినాథ్, గణేశ్వరరావు సమక్షంలో క్రీడాకారులకు అందజేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: పల్లిసారధి గ్రామంలో శనివారం రూ. 27 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుసుమ, హేమంత్, నాయకులు పాల్గొన్నారు.

జానపద సంబరాలకు కలెక్టర్‌కు ఆహ్వానం



ఆహ్వానపత్రం అందజేస్తున్న వేదిక ప్రతినిధులు

పలాస: మండలంలోని గురుదాసుపురంలో సంక్రాంతి సందర్భంగా జనవరి 11న జరగనున్న సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక జానపద సంబరాలకు హాజరుకావాల్సిందిగా వేదిక ప్రతినిధులు శనివారం కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌కు ఆహ్వాన పత్రిక అందించారు. కార్యక్రమంలో వేదిక అధ్యక్షుడు రాపాక ధనరాజు, సినీనటుడు డాక్టరు కుమార్‌నాయక్, మామిడి కృష్ణారావు, రామారావు పాల్గొన్నారు.

పశువైద్య ఉన్నతాధికారులకు సత్కారం



చంద్రశేఖరావు, శ్రీకాంత్‌లను సత్కరిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: జిల్లా పశుసంవర్థకశాఖ ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన పలాస అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పోతనపల్లి చంద్రశేఖరరావు, జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన మందస పశువైద్యుడు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్‌లను శనివారం పలాస ఏడీ కార్యాలయంలో సత్కరించారు.వీఏఎస్ మందస, ఏవీహెచ్ పలాస సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.ఉమాపతి, కె.మధుబాబు, ధర్మేంద్ర, కల్యాణ్, లక్ష్మి, వీరాస్వామి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ క్రీడాకారులకు అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: పట్టణంలో స్విమ్మింగ్‌పూల్ నిర్మాణానికి కృషిచేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి తెలిపారు. ఇటీవల తిరుపతిలో జరిగిన ఎస్జీఎఫ్ అండర్-19 రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో ఇచ్ఛాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గోవింద్‌బెహర, తరుణ్‌బెహర, సింహాచలం బెహరాలు తృతీయ స్థానాలు సాధించారు. వీరిని శనివారం అభినందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత నీలాపు ఢిల్లి, కోచ్ బత్తుల రామారావు పాల్గొన్నారు.

యువతకు ఓటు హక్కు తప్పనిసరి



వజ్రపుకొత్తూరు: పూండిలో ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్డీఓ భరత్‌నాయక్, విద్యార్థులు

- ప్రత్యేక ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి
- అవగాహన ర్యాలీలో ఆర్డీఓ భరత్‌నాయక్

వజ్రపుకొత్తూరు: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జనవరి 2024 నాటికి 18 ఏళ్లు నిండిన యువ ఓటర్లు తప్పనిసరిగా ఓటు హక్కును పొందేందుకు ముందుకు రావాలని, దేశ భవిష్యత్ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పలాస ఆర్డీఓ భరత్ నాయక్ పిలుపునిచ్చారు. వజ్రపుకొత్తూరు మండలం పూండిలో శనివారం సాయివినీత్ జూనియర్, డిగ్రీ, డైట్ కళాశాలల విద్యార్థులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి బస్టాండ్ కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.అప్పలస్వామి, ఉప తహసీల్దార్ వాయిలపల్లి గిరిరాజ్, ఆర్ఐ డి.పవిత్ర, ప్రిన్సిపాల్ ఎ.కైలాసరావు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు బత్తిని శ్రీనివాసరావు, జి.సాయిగోపాల్, ఎస్.షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.



నందిగాం: ఓటర్ల చైతన్య ర్యాలీ, మానవహారం నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

నందిగాం: పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వై.వి.పద్మావతి పిలుపునిచ్చారు. శనివారం నందిగాంలో ఓటర్ల చైతన్యర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ నెల 3, 9 తేదీల్లో ఓటర్ల నమోదును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కార్యక్రమంలో డీటీ భాగ్యలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

పలాసలో జీఎన్ జ్యూయలర్స్ ప్రారంభం



షోరూంలో నగలను పరిశీలిస్తున్న మంత్రి సీదిరి సతీమణి శ్రీదేవి, తదితరులు



జీఎన్ జ్యూయలర్స్ షోరూంను ప్రారంభిస్తున్న మంత్రి సీదిరి సతీమణి శ్రీదేవి



వెండివిభాగాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, వ్యాపారవేత్తలు

కాశీబుగ్గ: ప్రముఖ నగల విక్రయ సంస్థ జీఎన్ జ్యూయలర్స్ నూతన షోరూమ్‌ను పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో ప్రారంభించింది. కాశీబుగ్గ బస్టాండ్‌కు సమీపంలో కేటీ రోడ్డులో నూతన షోరూం ప్రారంభోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీమణి సీదిరి శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై బంగారు విభాగాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు వెండి విభాగాన్ని ప్రారంభించారు. తమ సంస్థ మూడో షోరూంను ఇక్కడ ఏర్పాటు చేశామని నరసన్నపేటకు చెందిన ప్రముఖ బంగారు వ్యాపారవేత్త గుడ్ల నారాయణరావు తెలిపారు. ప్రతి కొనుగోలుపై కచ్చితమైన బహుమతులతో పాటు, లక్కీడ్రాలో గెలిపొందిన వారికి ఎంత బంగారం కొంటే అంతే బంగారం ఉచితంగా ఇవ్వనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ ప్రతినిధులు

మందస: యూటీఎఫ్ మందస మండల నూతన కార్యవర్గ ఎన్నిక మందసలో శనివారం నిర్వహించారు. గౌరవ అధ్యక్షునిగా కొర్ల తేజేశ్వరరావు, అధ్యక్షుడిగా జగదీష్ బడిత్యా, సహాధ్యక్షులుగా ప్రియాంక మహరణ, గంట గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దాసరి ఈశ్వరరావు, కోశాధికారిగా శిస్టు సోమనాథ్, సీపీఎస్ కన్వీనర్‌గా దూగాన మాధవరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా పుచ్చ ఈశ్వరరావు, జిల్లా కౌన్సిలర్లుగా 13 మంది, కార్యదర్శులుగా 19 మంది, అకడమిక్ సెల్ కన్వీనర్‌గా ధర్మాపు కిరణ్, ఐటీసెల్ కన్వీనర్‌గా పి.మల్లికార్జునరావు, ఎస్.ప్రేమ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కోటబొమ్మాళిలో ఈ నెల 3న జరిగే స్వర్ణోత్సవ జిల్లా కౌన్సిల్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజాన పరమేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, అకడమిక్ సెల్ కో-కన్వీనర్ గున్న రమేష్, ప్రధాన కార్యదర్శి కొర్ల సోమేశ్వరరావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: నువ్వలరేవు పాఠశాలలో శనివారం యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు బల్ల చిట్టిబాబు అధ్యక్షతన వజ్రపుకొత్తూరు మండల నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. మండల శాఖ అధ్యక్షునిగా గొరకల శరత్‌కుమార్, ఉపాధ్యక్షులుగా బొత్స శోభారాణి, పి.హేమసుందర్, ప్రధాన కార్యదర్శిగా కంచరాన జయరాం, కింతలి సుజాత, మహిళా కమిటీ కన్వీనర్‌గా జి.సత్యవతి, సభ్యులుగా జి.శ్రీనివాసరావు, ధనుంజయ, శ్రీనివాసరావు, ఢిల్లేశ్వరరావు, తిరుపతిరావు తదితరులు ఎన్నికయ్యారు.

కరువు ప్రాంతంగా ప్రకటించాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్సీ రామారావు

కవిటి: తీవ్రవర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వరినాట్లు పడకపోవడం, కొన్నిచోట్ల పైరు ఎండిపోవడం వంటి విపత్కర పరిస్థితుల దృష్ట్యా ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌కు వినతిపత్రం అందించారు. బాహుదానది వరదగట్టు పటిష్టానికి నిధులు మంజూరు చేయాలని, ఇచ్ఛాపురం ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్‌సెంటర్, టెన్త్‌క్లాస్ ఓపెన్ స్కూల్‌పరీక్ష కేంద్రం ఏర్పాటుచేయాలని, బెలగం పంచాయతీ రాపాకపుట్టుగ పాఠశాలకు అదనపు తరగతిగది మంజూరీచేయాలని విన్నవించారు.

రేపు నౌపడ గేటు వద్ద రాకపోకలకు అంతరాయం

టెక్కలి: మండలంలోని నౌపడ మెయిన్ గేటు వద్ద ట్రాక్ మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 4న ఆ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిపివేస్తున్నట్లు రైల్వే సెక్షన్ పీడబ్ల్యూఐ మస్తాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నౌపడ-పూండి మార్గంలో వాహనాల రాకపోకలను నిలిపివేస్తున్నామని, వాహనచోదకులు సహకరించాలని కోరారు.

తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలి

సోంపేట: మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో ఈ నెల 4, 5 తేదీల్లో వర్షాలు పడే అవకాశమున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి సూచించారు. శనివారం జంకిభద్ర గ్రామంలో పర్యటించి రైతులకు సలహాలు సూచనలు అందజేశారు.

లింగ వివక్ష విడనాడాలి

టెక్కలి: గ్రామీణ ప్రాంతాల్లో లింగ వివక్ష లేకుండా చైతన్యపర్చాల్సిన బాధ్యత స్వయం సహాయక సంఘాలపై ఉందని వైఎస్సార్ క్రాంతి పథం ఏరియా కో-ఆర్డినేటర్ ఎస్.శ్రీరాములు అన్నారు. లింగ వివక్ష నియంత్రణ కార్యక్రమంలో భాగంగా శనివారం స్వయం సహాయక సభ్యులతో అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ హెచ్.వి.రమణమూర్తి, ఏపీఓ జి.నారాయణరావు, సీసీ లు వరదరాజు, పద్మ, నీలవేణి, సరోజిని పాల్గొన్నారు.

కాశీబుగ్గ: జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా లొద్దభద్రలో శనివారం ర్యాలీ నిర్వహించారు. పలాస మండల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్‌నాయుడు, ప్రభుత్వ విప్ గండు మోహనరావు, నాయకులు రామానందస్వామి, కొర్రాయి బాలకృష్ణ, పాలవలస వైకుంఠరావు, వైశ్యరాజు మోహనరాజు, బొత్స షణ్ముఖరావు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు

మందస: ప్రత్యేక చట్టాలతో మహిళలకు రక్షణ కలుగుతుందని ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు, సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో శనివారం వీఓఏ, వీఓ, సీసీలతో సమావేశం నిర్వహించారు. ఎంఎంఎస్ అధ్యక్షురాలు సవర కాంతమ్మ, కోశాధికారి బాలక విజయశ్రీ, మీనా, ఉషశ్రీ, చందన, సంతోషమ్మ, అక్కౌంటెంట్ కల్యాణి పాల్గొన్నారు.

‘అచ్చెన్న ప్రకటనలు హాస్యాస్పదం’

టెక్కలి: తన హయాంలో టెక్కలిని ఎంతో అభివృద్ధి చేశానంటూ ఆ పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రగల్భాలు పలుకుతున్నారని, గత టీడీపీ పాలనలో కేవలం టీడీపీ కార్యకర్తలే అభివృద్ధి చెందారని పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం శనివారం ఓ ప్రకటనలో దుయ్యబట్టారు. రహదారి విస్తరణలో ఎంతో మంది నిరుపేదలు నిరాశ్రయులయ్యారని, అయితే కేవలం టీడీపీ కార్యకర్తలకు మాత్రమే రావివలస సమీపంలో ఇంటి స్థలాలు ఇచ్చారని గుర్తు చేశారు.

మిగిలిన బాధితులకు ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. తహసీల్దారు కార్యాలయంలో పెద్ద ఎత్తున జరిగిన అవినీతిని దాచిపెట్టడానికి నిలువునా కార్యాలయాన్ని కాల్చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి కేంద్రమంత్రి కిల్లి కృపారాణి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు అచ్చెన్నాయుడు పేర్లు మార్చుకున్నారని గుర్తు చేశారు. హుదూద్ ఇళ్లను కార్యకర్తలకు పంచిపెట్టేందుకు విశ్వప్రయత్నాలు చేశారని చెప్పారు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భవనాలు నిర్మాణం చేస్తున్నారని, రాజకీయాలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నారని తెలిపారు.

పలాసలో పల్సర్ బైకులే టార్గెట్



సీసీ ఫుటేజీలో నిక్షిప్తమైన చోరీ ఘటన

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని 21వ వార్డు గాంధీనగర్ శివారులో దున్న రమేష్ ఇంటి వద్ద పార్కింగ్ చేసిన పల్సర్ బైక్ చోరీకి గురైంది. శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఓ యువకుడు వాహనం వైర్లు కత్తిరించి చాకచక్యంగా బైక్ స్టార్ట్ చేసి దర్జాగా వెళ్లిపోయాడు. ఆంధ్రా బ్యాంకు రోడ్డులో రెయిన్‌బో ఫొటో స్టూడియో యజమాని నూకల సుందరరావు పల్సర్ బైకు వైర్లు సైతం కత్తిరించి చోరీకి ప్రయత్నం చేశారు. అదే సమయంలో విశాఖపట్నం నుంచి సుందరరావు రావడంతో పక్క ఇంటి వద్ద బైక్ విడిచిపెట్టి పారిపోయారు. ఈ మేరకు పల్సర్ బైకు పోగొట్టుకున్న రమేష్ కాశీబుగ్గ పోలీసులకు సీసీ ఫుటేజీలను చూపించారు. కొన్ని నెలల కిందట కూడా మున్సిపల్ ఉద్యోగికి చెందిన పల్సర్ బైకును దొంగలు పట్టుకుపోయారు.

కబడ్డీ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



హాసినిని అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

వజ్రపుకొత్తూరు రూరల్: డోకులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మద్దు హాసిని ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-14 కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా శనివారం సర్పంచ్ వడ్డి సరిత, ఎంపీటీసీ కొయిరి భాగ్యలక్ష్మి, సచివాలయ కన్వీనర్ వడ్డి కరుణకర్, ఉపాధ్యాయులు అభినందించారు. ఇదే పాఠశాలకు చెందిన మద్దు రాజు, కొయిరి సిద్ధు, రెయ్యి వంశి, వడ్డి నేహ, కోనేరు మౌనికలు కూడా వివిధ క్రీడల్లో సత్తాచాటారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొయిరి ఢిల్లీరావు, పీఈటీ నాగమణి పాల్గొన్నారు.

ప్రాణం తీసిన ‘దుప్పటి’


అక్కిరెడ్డిపాలెం: దుప్పటి విషయంలో చెలరేగిన వివాదంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఇద్దరు కలిసి అతన్ని రాయి, రాడ్డుతో చంపేశారు. ఈ ఘటనకు సంబంధించి గాజువాక సీఐ ఎల్.భాస్కరరావు తెలిపిన వివరాలివీ..

దున్న కిరణ్ కుమార్(24), మోహన్, కొల్లాపల్లి శ్రీరాములు, మరికొందరు రోడ్ల పక్కన పడి ఉండే ఇనుము, ఇతర వస్తువులను సేకరించి స్క్రాబ్ దుకాణాల్లో విక్రయిస్తుంటారు. వచ్చిన డబ్బులతో మద్యం, మత్తు పదార్థాలు సేవించి రాత్రి వేళల్లో చట్టివానిపాలెం శ్మశానవాటిక, పాత శివాలయం పరిసరాల్లో ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తుంటారు. వీరికి సరైన నివాసం అంటూ లేదు. శుక్రవారం రాత్రి నిద్రకు ఉపక్రమించే సమయంలో శ్రీరాములు.. కిరణ్‌కుమార్ దుప్పటిని తీసుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో శ్రీరాములు రాయితో కిరణ్ తల వెనుక భాగంలో కొట్టడంతో తీవ్ర గాయమైంది. అక్కడే ఉన్న మోహన్ దాడికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు 108, డయల్ 100కు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి గాజువాక పోలీసులు చేరుకున్నారు. అప్పటికే కిరణ్ మరణించినట్లు 108 సిబ్బంది ధ్రువీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు కేజీహెచ్‌కు తరలించారు. కిరణ్ స్వగ్రామం బారువ. నిందితుల వివరాలు తెలియలేదు. నిందితులను అదుపులోకి తీసుకుని, రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.


ప్రజా సంక్షేమానికి పెద్దపీట

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని వక్తలు పేర్కొన్నారు. పలాస, ఇచ్ఛాపురం, టెక్కలి నియోజకవర్గాల్లోని సచివాలయాల వద్ద శనివారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై సంక్షేమ పథకాల వివరాలు తెలియజేసే బోర్డులను ఆవిష్కరించారు.

\- సాక్షి నెట్‌వర్క్



సోంపేట: జింకిభద్రలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ టి.పద్మావతి



ఇచ్ఛాపురం రూరల్: కొళిగాంలో పథకాల బ్రోచర్లతో లబ్ధిదారులు



టెక్కలి: పాతనౌపడలో ప్రచారం చేస్తున్న కన్వీనర్ హరి, జేసీఎస్ ఇన్‌చార్జి మోహన్, లోకేశ్వరావు, మురళీరెడ్డి



కోటబొమ్మాళి: సరియాపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న సర్పంచ్ పెట్ట శ్రీనివాసరావు, గృహసారథులు

సంక్షిప్తంగా..

పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో మర్రిపాడు యువకుడి ప్రతిభ



గోల్డ్ మెడల్ సాధించిన రమేష్‌యాదవ్

కాశీబుగ్గ/వజ్రపుకొత్తూరు రూరల్: హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగిన 9వ జాతీయ స్థాయి మల్టీ గేమ్స్‌లో ఓపెన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో వజ్రపుకొత్తూరు మండలం మర్రిపాడుకు చెందిన రాపాక రమేష్‌యాదవ్ బంగారు పతకం సాధించాడు. ఈయన ప్రస్తుతం విశాఖపట్నంలో చదువుతున్నాడు. యువకుడిని గ్రామస్తులు శనివారం అభినందించారు.

పిక్నిక్ ప్రమాదాలపై అప్రమత్తం



సిబ్బందితో మాట్లాడుతున్న సీఐ రమేష్

సోంపేట: కార్తీక మాసం వనభోజనాల సమయంలో బారువ సముద్రతీరంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని మెరైన్ సీఐ డి.వి.జె రమేష్ కుమార్ సిబ్బందికి సూచించారు. కార్తీకమాస ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చే అవకాశమున్నందున తీరంలోతీసుకోవలసిన జాగ్రత్తలపై శనివారం సిబ్బందికి సూచనలిచ్చారు.

జగనన్న కాలనీ నిర్మాణాలు వేగవంతం



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

మందస: జగనన్న కాలనీల నిర్మాణాల లక్ష్యాలను వేగవంతం చేస్తున్నట్టు ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు, హౌసింగ్ ఏఈ గార రామ్మోహనరావు చెప్పారు. మందస ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ 3307 ఇళ్లకు గాను 2276 గృహాలు ఇప్పటికే పూర్తయ్యాయని చెప్పారు. ఏఓ బూరగాన రుష్యేశ్వరరావు, పంచాయతీరాజ్ ఏఈ కణితి కృష్ణారావు, ఈఓపీఆర్డీ అరసాడ రఘుపతిరావు, సీఓ సారి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

22న పాణిగ్రాహి వర్ధంతి సభ

పలాస: ఈ నెల 22న బొడ్డపాడు అమరవీరుల స్మారక మందిరం వద్ద విప్లవ కవి సుబ్బారావు పాణిగ్రాహి వర్ధంతి సభను అరుణోదయ, ప్రజాకళామండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకుడు సన్నశెట్టి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ నెల 5న స్మారక మందిరం వద్ద అరుణోదయ, ప్రజాకళామండలి ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు కరపత్రాన్ని విడుదల చేస్తారని పేర్కొన్నారు.

కాలనీ నిర్మాణానికి సహకరించాలి

ఇచ్ఛాపురం: మున్సిపాలిటి పరిధిలో ఆటోయూనియన్ కార్మికులకు సంబంధించి జగనన్న ఆటోకాలనీకి అధికారులు సహకరించాలని భగవతి శ్రీ స్వేచ్ఛావతి ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం రెవెన్యూ సిబ్బందికి వినతిపత్రం అందించారు. జగనన్న కాలనీల కోసం ఆటోయూనియన్ కార్మికులకు ఏఎస్‌పేట వద్ద కేటాయించిన స్థలాన్ని మార్పుచేయాలని, ఆటో కార్మికులందరికీ ఒకేచోట స్థలం ఇప్పించాలని కోరారు.

కల్వర్టు పనులకు భూమిపూజ

సోంపేట: పలాసపురం పంచాయతీ పరిధిలో ఏడు కల్వర్టుల పనులకు సర్పంచ్ తడక జోగారావు శనివారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పొలాకి వెంకటరమణ, నాయకులు దున్న మోహనరావు, పిరియా కృష్ణారావు పాల్గొన్నారు.

క్వారీ అనుమతులు రద్దు చేయాలి

కంచిలి: నువాగడ గ్రామం వద్ద నల్లరాయి మెట్టపై గ్రానైట్ తవ్వకాల అనుమతులు రద్దుచేయాలని సీపీఐ నేతలు డిమాండు చేశారు. ఈ మేరకు శనివారం స్థానికులతో కలిసి తవ్వకాలను అడ్డుకున్నారు. నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు సాలిన నారాయణస్వామి, అయినింటి లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

మహిళకు ఆర్థిక సాయం



సాయం అందజేస్తున్న సభ్యులు

సోంపేట: మండలంలోని సిరిమామిడి గ్రామానికి చెందిన ఎలమంచి ఢిల్లేశ్వరి నరాల వ్యాధితో బాధపడుతుండటంతో చికిత్స నిమిత్తం మై బెస్ట్ ఫర్ ఎవ్వర్ టీం సభ్యులు శనివారం రూ. పది సాయం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు మోస మనోజ్, హరీష్, కుమార్ పాల్గొన్నారు.

కామయ్య మాస్టారు మృతికి సంతాపం



బడ్డ కామయ్య

కాశీబుగ్గ: చినబాడాం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నేత బడ్డ కామయ్య(83)మాస్టారు శనివారం అనారోగ్యంతో మరణించారు. ఉపాధ్యాయ వృత్తిని విడిచిపెట్టి నాయకుడిగా రాణించిన కామయ్య స్వగ్రామంలోనే నారాయణ ఆశ్రమం ఏర్పాటు చేసి ప్రతి ఆదివారం నిరుపేదలు, అనాథలకు అన్నదానం చేసేవారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారులు ఉన్నారు. ఈయన మృతిపట్ల పలువురు సంతాపం తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వ తీరుతో యువతకు అన్యాయం

టెక్కలి: కేంద్రంలో మోదీ నిరంకుశత్వ పాలనతో నిరుపేదలు, మధ్య తరగతి కుటుంబాలు, నిరుద్యోగ యువతతో పాటు అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని డీసీసీ అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు అన్నారు. శనివారం టెక్కలి మండలం నౌపడ సమీపంలోని తన కార్యాలయంలో నిరుద్యోగ పోరాట సమితి, దళిత సంఘం ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం నిరుద్యోగ పోరాట సమితి బ్రోచర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు కోత మధుసూదనరావు, నిరుద్యోగ పోరాట సమితి నాయకుడు టి.సూర్యం, దళిత సంఘం ప్రతినిధి ఎ.మాధవరావు, ఉమాశంకర్, ప్రదీప్, ధనుంజయ పాల్గొన్నారు.